ఆ తీర్పు ననుసరించి 1882-వ సంవత్సరములో భాగము పంచుకబడకుండ ఎస్టేటు కోర్టాఫ్ వార్డ్సువారి స్వాధీనములో నుంచబడినది. శ్రీ



శ్రీ రాజా నారయప్పారావు బహద్దరుగారు

ముగ్గురు కుమారులును వీరివంతునకు వచ్చిన ఆఱవ భాగ మగు వెంట్రప్రెగడ ఎస్టేటును తిరిగి మూడు భాగములుగ పంచుకొనిరి.



i శ్రీ రాజా రాజగోపాల అప్పారావు బహద్దరుగారు. వెంట్రప్రెగడ యెస్టేటు జమీందారులు. వీరు నిస్సంతుగా 1793-వ సం. జూలై 13-వ తేదీని కాలముచేయుటవలన వారి "వియలు" ప్రకారము వారి తమ్ముల కుమారు లగు శ్రీ రాజా సింహాద్రి

అప్పారావు బహద్దరుగారు ప్రస్తుతము ఎస్టేటుకు ప్రభువులై యున్నారు.



ii శ్రీ రాజా రామచంద్ర అప్పారావు బహద్దరు గారు, ముసునూరు ఎస్టేటు జమీందారులు. వీరు 1909-వ సం. మే 4-వ తేదిని కాలము చేసినందున వీరి జ్యేష్ఠపుత్రు లగు శ్రీ రాజా నారయ్యప్పారావు బహద్దరుగారు ఎస్టేటును వ్యవహరించుచున్నారు. రెండవ కుమారులు వెంట్రప్రెగడ జమీందారు లని పైన వ్రాసియున్నాము. మూడవ కుమారు లగు శ్రీ రాజా రాజగోపాల అప్పారావు గారు బాలు రగుటచేత విద్య నభ్యసించుచున్నారు.

iii శ్రీ రాజా వరదరాజ అప్పారావు బహద్దరుగారు. వీరు గన్నవరము ఎస్టేటు జమీందారుగారు. వీరికి పుత్రసంతతి లేదు. ఇరువురు పుత్రికలు కలరు.

2. శ్రీ రాజా రంగయ్యప్పారావు బహద్దరుగారు. వీరు మొదటి నుండియు అన్నగారియందు విశేషానురాగము గలవారై యుండిరి. శాస్త్రీ భాషయందు పాండిత్యము గలవారు. "మహానమా" అను పారసీక గ్రంథమును ఆంధ్రీకరించిరి. వీరు అధికధార్మికు లనియు భూతదయ గలవా రనియు ప్రఖ్యాతి గాంచిరి. వీరు నూజవీడు సంస్థానపు జనుల యుపయోగము నిమిత్త మొక హైస్కూలును నూజవీడునందు స్థాపించిరి. బెజవాడలో వికలాంగులకు ప్రతిదినమును అన్నము పెట్టుట కేర్పాటుచేసిరి. వీరి సత్కార్యములును పరోపకారచింతయు గవర్న మెంటువారు కనిపెట్టి వీరికి "రాజా" అను బిరుదు నొసంగిరి. వీరు 1906-వ సంవత్సరము జూలై 20-వ తేదీని పుణ్యలోకప్రాప్తిని పొందిరి. వీరికి పుత్రసంతానము లేనందున వీరి తమ్ముని కుమారులును కపిలేశ్వరపురము జమీందారులును అగు శ్రీ రాజా వేంకటరంగయ్యప్పారావు